VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 249

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 17 ఫిబ్రవరి 2026



## విశిష్ట సేవా పురస్కార గ్రహీత కు శుభాకాంక్షలు





శ్రీ చిన్ని రామసత్యనారాయణ గారు
అధ్యక్షులు: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి... ఆర్యవైశ్యులు హితం కోరుకునే నాయకుడు...

తెలుగు దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి... స్నేహశీలి... సేవలో ముందుండే నాయకుడు...

శ్రీ తటవర్తి రమేష్ గారికి ఆయన సేవల్ని గుర్తించి... పెనుగొండలో...

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు

విశిష్ట సేవా పురస్కారం అందజేసిన సందర్భంగా శుభాకాంక్షలు



శ్రీ తటవర్తి రమేష్ గారు
రాష్ట్ర సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
- తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి
- అధ్యక్షులు : కావలి మండల ఆర్యవైశ్య సంఘం

తటవర్తి వాసు
డైరెక్టర్ : ఏపీ ఆర్యవైశ్య కార్పోరేషన్

గంగిశెట్టి కిషోర్

ఓరుగంటి సురేష్

వివి సునీల్

గాదంశెట్టి మధుసూదనరావు

గాదంశెట్టి వంశీకృష్ణ

చన్నా కొండలరావు

మంచికంటి మురళీ

మొగళ్ళపల్లి రాజశేఖర్

మిద్దే సతీష్

# ఏపీలో టెక్ పాలన గ్రేట్

● ఆర్టీజీఎస్ సందర్శన అనంతరం బిల్ గేట్స్ వ్యాఖ్య ● డేటాలేక్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి గేట్స్‌కు వివరించిన సీఎం

● ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ మార్పు తెస్తోందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు











**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్ అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజంటేషన్లను తిలకించారు. ఆర్టీజీఎస్ నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆసాంతం పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ముందుగా రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ విభాగాలనూ అనుసంధానించామని తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి దానిని ప్రజలకు వేగంగా అందిస్తున్నట్టు తెలియచేశారు. 42 రకాల సమాచారాన్ని ప్రజలకు, రైతులకు అందించటం ద్వారా తక్షణం స్పందించేందుకు ఆస్కారం కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవల్ని కూడా సులభతరం చేశామని...ప్రజల చేతుల్లోకి 921 సేవలను తీసుకెళ్లామని సీఎం వివరించారు. వీటిని ఆసక్తిగా పరిశీలించిన బిల్ గేట్స్ పౌరసేవలను సులభతరం చేయటం బాగుందని కితాబిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఏపీలోని ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రిని గేట్స్ అడిగారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి బ్లాక్ చైన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులను భద్రపరుస్తున్నామని వివరించారు. భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేసి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వ డాక్యుమెంట్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా ఏపీ ఏఐ సెర్చ్ బార్ ను అందుబాటులోకి తెచ్చామని అధికారులు గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు. దీనిని పరిశీలించిన బిల్ గేట్స్ పన్నుల వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల వసూళ్ల ప్రక్రియ బాగా సులభతరమైందని, వసూళ్లు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు.

**సంజీవని ప్రాజెక్టు వెరీ నైస్ : గేట్స్..** గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి వైద్య పరీక్షల అనంతరం ఏం చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటే వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయని గేట్స్ ఆరా తీశారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు చక్కగా ఉందని కితాబు ఇస్తూ... దట్స్ వెరీ నైస్ అంటూ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్ మార్పు, ఆహారం తీసుకునే అంశాల్లో సలహాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఏఐ వినియోగం ద్వారా ప్రాథమికంగా వారి సందేహాలను తీర్చేలా వైద్య సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి వైద్య సేవలు అందించే విధానం చాలా బాగుందని ప్రశంసించారు. భారత్ బయోడిజైన్ ద్వారా భవిష్యత్తులో వైద్య సేవలు అందించే విధానాన్ని గేట్స్ అడిగి తెలుసుకున్నారు. అల్ట్రా సౌండ్ పరీక్షలు, స్కానింగ్ పరీక్షల కోసం గర్భిణులు ఎక్కువ వ్యయం చేయాల్సి వస్తోందని.. డయాగ్నోస్టిక్స్ సేవలు తక్కువ వ్యయానికే అందితే వారికి వెసులుబాటు ఉంటుందని గేట్స్ వ్యాఖ్యానించారు. అనంతరం ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలపై ఇచ్చిన ప్రజంటేషన్‌ను కూడా బిల్ గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. రాజధాని నిర్మాణంలో 30 శాతం మేర నీటి వనరులు, పచ్చదనం కోసం కేటాయించిన ప్రణాళిక బాగుందని అన్నారు. రాజధాని నిర్మాణం జరుగుతున్న తీరును గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ వ్యాఖ్యానించారు.

**గేట్స్‌కు యువ అధికారుల ప్రజెంటేషన్..** అంతకుముందు ఆర్టీజీఎస్ కేంద్రంలోకి వచ్చిన బిల్ గేట్స్‌కు వీడియో డిస్ ప్లే వాల్‌పై యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఆర్టీజీఎస్ ప్రత్యేక అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్, సురేశ్ కుమార్‌లు ప్రజంటేషన్ల ద్వారా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్సు, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో జరిగిన ప్రజంటేషన్ల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ కె.విజయానంద్ సహా తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించిన గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్

### ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలించిన బిల్ గేట్స్





**అమరావతి,కలంకౌంటర్ :** రియల్ టైమ్ గవర్నెన్సు ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి తెలుసుకున్న బిల్ గేట్స్. ఆర్టీజీఎస్‌లోని డిస్ ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించిన బిల్ గేట్స్. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని వివరించిన సీఎం చంద్రబాబు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందన్న గేట్స్. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమారాచాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు తెలిపిన సీఎం. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరును పరిశీలించిన గేట్స్. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని ప్రశ్నించిన బిల్ గేట్స్. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని... అలాగే, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపిన అధికారులు. ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉందన్న గేట్స్ , జీఎస్టీ విధానంతో దేశంలో పన్నుల వసూళ్లు కూడా గణనీయంగా పెరిగిందని తెలిపిన సీఎం చంద్రబాబు. తమ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును అడిగి తెలుసుకున్న బిల్ గేట్స్. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని తెలుకున్న గేట్స్. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ దట్స్ నైస్ అంటూ వ్యాఖ్యానించిన బిల్ గేట్స్. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని తెలిపిన అధికారులు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని తెలిపిన సీఎం చంద్రబాబు... గ్రేట్ అంటూ కితాబిచ్చిన బిల్ గేట్స్. బయో డిజైన్ ద్వారా వైద్య సేవలు అందించే విధానాలను అడిగి తెలుసుకున్న ల్ గేట్స్. డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ వ్యయానికే అందితే పేదలకు వెసులుబాటు ఉంటుందన్న గేట్స్. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్న బిల్ గేట్స్. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్య. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు...గ్రేట్ వర్క్ అంటూ కితాబిచ్చిన గేట్స్.

## బిల్ గేట్స్‌కు గన్నవరంలో మంత్రి లోకేశ్ ఘన స్వాగతం

- ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న బిల్ గేట్స్
- బిల్ గేట్స్ కు స్వాగతం పలికిన మంత్రులు నారా లోకేశ్, అనిత, అచ్చెన్నాయుడు సత్యకుమార్ యాదవ్
- సచివాలయం వద్ద స్వాగతం పలకనున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి,కలంకౌంటర్ :** గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, కె.అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌తో పాటు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిల్ గేట్స్‌తో పాటు అధికారులు, మంత్రుల బృందం సచివాలయానికి బయల్దేరారు. ఈ పర్యటనలో బిల్ గేట్స్‌తో పాటు ఫౌండేషన్‌కు చెందిన ఆరుగురు ప్రతినిధుల బృందం కూడా సచివాలయానికి రానుంది. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో వారు సమావేశమవుతారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్)ను బిల్ గేట్స్ సందర్శించనున్నారు. ఆర్టీజీఎస్ ద్వారా అమలవుతున్న విధానాలు, అందుతోన్న ఫలితాలను సీఎం చంద్రబాబు గేట్స్‌కు వివరించనున్నారు. అనంతరం సీఎం, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు బిల్ గేట్స్ బృందంతో సమావేశమై.. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అమలు చేస్తున్న ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై కీలక చర్చలు జరపనున్నారు.

# వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన బిల్ గేట్స్













**ఉండవల్లి,కలంకౌంటర్ :** ఉండవల్లిలోని వ్యవసాయక్షేత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సందర్శించారు. అక్కడ ప్రకృతి సాగు ఉత్పత్తులను పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ రంగంలో అవలంభిస్తున్నఏఐ సహా ఇతర సాంకేతిక విధానాల గురించి అధికారులు ఈ సందర్భంగా వివరించారు. డ్రోన్ల సాయంతో పంటల్లో చీడపీడలు నివారిస్తున్న తీరును స్వయంగా పొలంలోకి వెళ్లి గేట్స్ తిలకించారు. అనంతరం అక్కడ రైతులతో బిల్ గేట్స్ ముఖాముఖి చర్చించారు. వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న ముఖ్యమంత్రికి, బిల్ గేట్స్‌కు మహిళా రైతులు స్వాగతం పలికారు. వారు వండి తీసుకుచ్చిన స్థానిక వంటలను బిల్ గేట్స్ రుచి చూశారు.

## ఫిబ్రవరి 21న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ (జష్ట్రవం) లీగ్ ప్రారంభం

● విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడే శాఫ్ లీగ్ లక్ష్యం ● జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారులుగా రాణించేందుకు విద్యార్థులకు తర్ఫీదు ● క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి



**విజయవాడ, కలంకౌంటర్ :** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తయారు చేసి వారు జాతీయ, అంతర్జాతీయ క్రీడాంశాల్లో పోటీపడి విజేతలుగా నిలిచేలా శాఫ్ లీగ్ నిర్వహిస్తున్నామని క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి అన్నారు. స్థానిక బెరంపార్క్ లో సోమవారం క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి, ప్రముఖ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి, ప్రముఖ బ్యాట్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు లు శాఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహించే శాఫ్ లీగ్ ట్రోఫీ, మస్కట్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఆధ్వర్యంలో 'శాప్ లీగ్' తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి (+త్ఘుంంతీశీశే శ్రీవజవశ్రీ) నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యమన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖ, SGF (School Games Federation) తో కలిసి పని చేస్తాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21 న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ (జష్ట్రవం) లీగ్ ప్రారంభం కానుందన్నారు. దీని కోసం ఇప్పటికే సుమారు 20,000 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేవలం ప్రతిభను గుర్తించడమే కాకుండా, ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో కోనేరు హంపి, పి.వి. సింధు వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పిస్తామని వీసీ మరియు ఎండీ బీ. భరణి తెలియజేశారు.

## మున్సిపల్ ఛైర్మన్ గా లింబాద్రి



**తెలంగాణ, కలంకౌంటర్ :** మెట్ పల్లి మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికైన జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారం లింబాద్రి కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# పాలనలో ప్రక్రియలు, నిబంధనల్లో మరింత సరళీకరణ

● రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్ష ● ఆర్టీజీఎస్‌లో బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులకు సీఎం అభినందన

**అమరావతి,కలంకౌంటర్ :** పాలనలో వివిధ ప్రక్రియలను, నిబంధనల్ని మరింత సరళీకరించేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కొన్ని చట్టాలను కూడా సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. దీనిపై అధ్యయనం కోసం ఓ కమిటీ వేయాలని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం సమీక్షించారు. టెక్నాలజీ అనుసంధానంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి అనుగుణంగా ప్రతీ ప్రభుత్వ శాఖ సన్నద్ధం కావాలని.. సులభతరమైన పౌర సేవల్ని అందించాలని సీఎం సూచించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా చెల్లింపులు ఇతర ప్రభుత్వ సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కోకూడదని... ఆటోమేషన్ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణా సామర్ధ్యాలను మరింత మెరుగు పరుచుకునేలా వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కోర్సులను అందించాలని సీఎం సూచించారు. వార్షిక నివేదికల్లోనూ సామర్ధ్యాన్ని ప్రతిఫలించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో ఇచ్చిన ప్రజెంటేషన్లు అద్భుతంగా



ఉన్నాయని ఆయన అధికారులను అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్లు బిల్ గేట్స్‌ను కూడా ఆకట్టుకున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో గేట్స్ ఫౌండేషన్ ద్వారా చేపట్టే ప్రాజెక్టులను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు.

**అత్యుత్తమ ప్రమాణాలు అనుసరించాలి..** ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాల్ని అన్నింటా అనుసరించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రజల నుంచి మంచి అభిప్రాయం వ్యక్తం అవుతుందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారాన్ని మరింత రుచికరంగా ఉండేలా చూడాలని సీఎం సూచనలు చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక బెస్ట్ హాస్టల్‌ను మోడల్‌గా తీసుకుని మిగిలిన వాటిలోనూ అవే ప్రమాణాలను పాటించేలా చూడాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో విజిబుల్ పోలీసింగ్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. నేరాల రేటును తగ్గించే అంశంలో పోలీసు విభాగం తమ పూర్తి సామర్ధ్యాన్ని ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యల్ని ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని హోంశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎప్పటికప్పుడు చెత్తను క్లియర్ చేయటంతో పాటు కలుషిత నీటి సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే ముందస్తు కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు డ్రోన్ వినియోగాన్ని పెంచి పౌరసేవలను మరింత సరళతరం చేయాలన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, సీఎస్ కె.విజయానంద్ పురపాలక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వైభవంగా ప్రారంభమైన అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు

ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్







**మహానంది,కలంకౌంటర్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన "అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన (బండలాగుడు పోటీలు)" అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పవిత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో, శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి వారి సన్నిధిలో, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ 'అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన'ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఒంగోలు జాతి ఎద్దులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని. రైతులు తమ బిడ్డలకంటే మిన్నగా పెంచుకున్న ఈ పశుసంపదను ప్రదర్శించడం, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటమే అని అన్నారు. రైతు రాజ్యమైన మన రాష్ట్రంలో వ్యవసాయానికి, పాడి పరిశ్రమకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని , కొట్టాల శివనాగిరెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, రాజేష్, సురేష్, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), నాగేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది గంగిశెట్టి రాజేశ్వరరావు, అడ్వకేట్ ఖలీల్, భారీ సంఖ్యలో రైతులు, భక్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పై హర్షం వ్యక్తంచేసిన ఎం ఎల్ ఏ ఇంటూరి

● రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా 2026-27 బడ్జెట్ ● విద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత
● అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసే బడ్జెట్ ఇది ● ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేటాయింపులు

**కందుకూరు,కలంకౌంటర్ :** 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా, రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆయన మాట్లాడుతూ.... ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందించిందని, ఒకవైపు ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే అభివృద్ధి, సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ ను 3,32,205 కోట్లతో ప్రవేశపెట్టగా... ఈసారి అత్యధికంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు 13,569 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో 18,224 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని పాఠశాల విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ... 32,308 కోట్లు ప్రకటించడం గొప్ప విషయమని ప్రశంసించారు. మొత్తంగా సంక్షేమ పథకాలకు కేటాయింపులను 41,726 కోట్లనుంచి 53,190 కోట్లకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే



నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాగే బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమం కోసం ఈ ఏడాది బడ్జెట్లో దాదాపు 97 వేల కోట్లు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని, గత ఏడాది బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయిస్తే... ఈసారి 6,357 కోట్లు ప్రకటించారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. పేదలకు ఆరోగ్య భద్రత లో భాగంగా, వైద్య ఆరోగ్యశాఖలకు 38,700 కోట్లు ఇచ్చారని చెప్పారు. ప్రతి ఏడాదికి కొత్తమార్పు వచ్చేలా, అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి జరిగేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. విజన్ 2047 లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 12.3 శాతం వడ్డీతో ఎడాపెడా అప్పులు చేసి, ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేవలం 9 శాతం వడ్డీని చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ ఒకటిన్నర ఏడాదిలో వివిధ కేటగిరీల్లో దాదాపు 30 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయటం ఒక రికార్డు కాగా... కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు 20 లక్షల నుండి 45 లక్షల వరకు ఉచిత భీమా కవరేజ్ కల్పించే పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకాన్ని తీసుకురావడం గొప్ప విషయమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఇంత మంచి బడ్జెట్ ను ప్రవేశపెడితే... వైసిపి నేతలు చౌకబారు విమర్శలను చేస్తున్నారని, అది వారికి కొత్తేమీ కాదన్నారు. ఏ ప్రభుత్వం తమకు మేలు చేస్తుందో అనే విషయాన్ని ప్రజలు నిరంతరం గమనిస్తూనే ఉన్నారని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.

# పరమశివుని దివ్య ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి - మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్.







**పామర్రు,కలంకౌంటర్ :** మహాశివరాత్రి సందర్భంగా మంటాడ శివాలయంలో వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రప్రసాద్ గారుఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... ముల్లోకాలను ఏలేటువంటి ముక్కంటి పరమశివుడు అని, రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని శివాలయాల్లో లక్షలాదిమంది భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారని, ప్రభుత్వం కూడా అన్ని శివాలయాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిందని పరమశివుని ఆశీస్సులతో మనమందరం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు రాజేంద్రప్రసాద్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, తెదేపా నాయకులు రత్నం బుజ్జి, గుర్రాల సాయి తదితరులు పాల్గొన్నారు

# వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలి

**తాళ్లపూడి,కలంకౌంటర్ :** తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలోని ఏపీ జేఏసీ అమరావతి పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని తహసిల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం లంచ్ సమయంలో సమయపాలన మరియు పని ఒత్తిడి ప్రయారిటీ లేని పనులు వన్ బై వన్ కాకుండా రకరకాల పనులు టైం సంబంధం లేకుండా పై అధికారులు వీఆర్వోల పై తీవ్ర ఒత్తిడి గురి చేయటం వలన ఇదే విషయంలో గతంలో సీసీఎల్ వారికీ ఉదయం 10 గం 30ని "నుండి సాయంత్రం 5గం "వరకు మాత్రమే విధులు నిర్వహించేలా ప్రభుత్వానికి అర్జీ ఇవ్వడం జరిగింది. దానిపై ఏ విధమైన చర్య తీసుకోలేదు దానికి నిరసనగా ఫిబ్రవరి 19 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం నిరసన కార్యక్రమాలు కొనసాగుతూ ఉన్నాయి అని వి ఆర్ ఓ లు తెలియజేయడం జరిగిందన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు




**ఒంగోలు,కలంకౌంటర్ :** ఆక్సిడెంట్ లో మృతి చెందిన బాధిత పోలీస్ కుటుంబానికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందచేసారు. ఆర్మీడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన యం.నిరీక్షణ బాబు సతీమణి రత్నకుమారి కి రూ. 20,37,000/- చెక్కును అందచేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖాపరంగా అందాల్సిన ఇతర ప్రయోజనాలు త్వరలోనే అందేలా చూస్తామని, మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చునని వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ భరోసా కల్పించారు.

# కృష్ణా జిల్లా రగ్బీ మీట్‌లో బాలురు, బాలికల రన్నరప్‌గా నున్న పిఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్నలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్‌పిహెచ్‌ఎస్) విద్యార్థులు అండర్-12 కృష్ణా జిల్లా స్థాయి రగ్బీ టోర్నమెంట్-కమ్-జిల్లా జట్టు ఎంపికలలో బాలురు మరియు బాలికల విభాగాలలో రన్నరప్ స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ టోర్నమెంట్ గన్నవరంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ బాలురలో జరిగింది, దీనికి జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలు పాల్గొన్నాయి. పోటీ అంతటా నున్న పాఠశాల జట్లు అద్భుతమైన జట్టుకృషి, క్రమశిక్షణ మరియు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రెండు విభాగాలలోనూ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. బాలుర ఫైనల్‌లో, నున్న జెడ్‌పిహెచ్‌ఎస్ జట్టు పెద అవుటపల్లిలోని జెడ్‌పిహెచ్‌ఎస్ చేతిలో ఓడిపోయి రెండవ స్థానంలో నిలిచింది. బాలికల ఫైనల్‌లో, విజయవాడలోని కొత్తపేటలోని ఎంఎస్‌ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చేతిలో ఓడిపోయి జట్టు రన్నరప్ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్ విద్యార్థులను ప్రశంసనీయమైన విజయానికి మరియు జిల్లా స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తెచ్చినందుకు అభినందించారు. జట్ల విజయంలో కీలక పాత్ర పోషించిన అంకితభావంతో కూడిన శిక్షణ మరియు మార్గదర్శకత్వం కోసం ఫిజికల్ డైరెక్టర్ (పిడి) టి శ్రీ లతను కూడా ఆయన ప్రశంసించారు. పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు ఈ ప్రదర్శన పట్ల గర్వంగా వ్యక్తం చేశారు, ఇటువంటి విజయాలు మరింత మంది విద్యార్థులు క్రీడలలో పాల్గొనడానికి ప్రోత్సాహాన్ని ఇస్తాయని మరియు సంస్థకు మరిన్ని కీర్తిని తెస్తాయని పేర్కొన్నారు.

# శ్రీ వాసవి క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు





**పెడన,కలంకౌంటర్ :** మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య జన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన వారి సహకారంతో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ శివ పరమాత్ముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించామన్నారు. స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఉపాలయము నందు శ్రీ విశ్వేశ్వర స్వామి వారికి ఉదయం అన్నాభిషేకం అభిషేకములు ప్రత్యేక పూజలు రాత్రి 7 గంటలకు గార్లపాటి జగన్ మోహన్ రావు గోమతి దంపతులచే శివపార్వతుల శాంతి కళ్యాణం అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో శ్రీ విశ్వేశ్వర స్వామి వారికి 21 రకముల ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకములను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అర్చకులు కోట సతీష్ శర్మ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జాము నుండి పెడన పట్టణ మండల పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకుని మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు కార్యదర్శులు కోడూరు రమేష్ జవాజి నాగు సభ్యులు జల్లూరి కోటేశ్వరరావు వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరు విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవాజ మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ కార్యవర్గ సభ్యులు జల్లూరి శిరీష శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద ఆర్గనైజింగ్ కార్యదర్శి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ఢిల్లీలో చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన నారా లోకేశ్
- తన అట్లాంటా పర్యటనలో ఈ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చినట్లు వెల్లడి
- దేశ విమానయాన రంగానికి నైపుణ్యవంతులను అందించడమే లక్ష్యం
- యువ పైలట్ క్యాడెట్లతో ముచ్చటించిన మంత్రి లోకేశ్



**విజయవాడ, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీలో 'చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్' అనే సంస్థను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న ఆయన ఈ సంస్థ కార్యకలాపాలను లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగానికి ప్రపంచ స్థాయి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో తాను అమెరికాలోని అట్లాంటాలో పర్యటించినప్పుడు ఈ ఏవియేషన్ సర్వీసెస్ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చిందని, అది ఇప్పుడు కార్యరూపం దాల్చిందని లోకేశ్ వివరించారు. దేశ ఏవియేషన్ రంగం ఎదుగుదలకు అవసరమైన ప్రతిభావంతులను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం, ఢిల్లీ విమానాశ్రయం నేపథ్యంలో యువ పైలట్ క్యాడెట్లతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నట్లు లోకేశ్ తెలిపారు. యువ క్యాడెట్లతో ముచ్చటించడం భారత విమానయాన రంగ భవిష్యత్తుకు అద్దం పట్టిందని, వారితో సంభాషణ అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కొత్త సంస్థ ద్వారా దేశ విమానయాన రంగానికి మరింత ఊతం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల భేటీ



**అమరావతి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారంతో పరిష్కరించాల్సిన పలు అంశాలను భేటీలో ప్రస్తావించారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్లు వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజలకు లబ్ధి జరుగుతుందని తుమ్మల అభిప్రాయపడ్డారు. వీటికి సంబంధించిన పలు వివరాలను ముఖ్యమంత్రికి ఆయన తెలియచేశారు. రెండు ప్రభుత్వాలు ఉన్నత స్థాయిలో సంప్రదింపుల ద్వారా ఈ సమస్యల పరిష్కారం జరుగుతుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ఈడేపల్లి జోడుగుడుల దేవస్థానంలో నవగ్రహ దేవత ఆరాధన రుద్రాభిషేకం పూర్ణాహుతి కార్యక్రమాలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆగమ శాస్త్రం ప్రకారం వేద పండితులు అర్చకులు పుణ్య దంపతులచే నిర్వహించారు రేపు ఈడేపల్లి జోడుగుడుల దేవస్థానంలో మంగళవారం అమావాస్య పురస్కరించుకుని కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు అనంతరం బుధవారం మహా అన్న సమారాధన ఏర్పాటు చేసినట్టు ఆలయ చైర్మన్ వీరబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈవో రామ్మోహన్రావు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు పాలక మండలి సభ్యులు తోట పవన్, రామాచారి, దింటకుర్తి ప్రసాద్, చింత శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నైస్... గుడ్... గ్రేట్-రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై గేట్స్ ప్రశంసలు



**అమరావతి,కలంకౌంటర్ :** గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన ఆసక్తికరంగా సాగింది. గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ... భవిష్యత్ ప్రణాళికలపై చర్చించుకునేలా బిల్ గేట్స్ పర్యటన జరిగింది. గేట్స్ పై ఉన్న అపారగౌరవంతో నారా లోకేష్ సహా నలుగురు మంత్రులను గన్నవరం విమానాశ్రయానికి పంపి స్వాగతం పలికారు. సచివాలయంలో మొదటి బ్లాకులో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిల్ గేట్స్ కు ఆత్మీయ స్వాగతం పలికారు. మొదటి బ్లాక్ వద్ద తనకు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబును చూడగానే కారు దిగుతూనే హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ.. అంటూ గేట్స్ ముఖ్యమంత్రిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సహా ఇతర కెబినెట్ మంత్రులను బిల్ గేట్స్ కు సీఎం చంద్రబాబు పేరు పేరునా పరిచయం చేశారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా తన ఛాంబర్లోకి వచ్చిన బిల్ గేట్స్ కు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించారు. శ్రీవారి ప్రాసస్త్యాన్ని.. తిరుమల క్షేత్రం గొప్పదనాన్ని బిల్ గేట్స్ కు సీఎం వివరించారు. గేట్స్ ఫౌండేషన్ బృందంతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం ఆర్టీజీ సెంటర్ కు గేట్స్ ను తీసుకెళ్లిన ముఖ్యమంత్రి.. ఆ విభాగం పనితీరును వివరించారు. పాలనా వ్యవహారాల్లో, విపత్తుల్లో, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విషయంలో అడ్వాన్స్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించుకుంటున్నామనే అంశాన్ని ఉదాహరణలతో సహా ముఖ్యమంత్రి వివరించారు. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ప్రోగ్రస్ ను ముఖ్యమంత్రి వివరించగా... దట్స్ నైస్ అంటూ మెచ్చుకున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం గురించి గ్రేట్ అంటూ గేట్స్ అభినందించారు. డేటా లేక్, వాట్సాప్ గవర్నన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడాన్ని అభినందించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందించగలిగితే... పేద వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడిన గేట్స్ అమరావతి రాజధాని ప్రణాళికలను.. బ్లూ-గ్రీన్ కాన్సెప్టును, అత్యాధునిక పద్ధతుల్లో ఫ్యూచర్ సిటీగా నిర్మిస్తున్న విధానాన్ని తెలుసుకున్న బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ రాజధాని మాస్టర్ ప్లాన్ ను మెచ్చుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎటువంటి ప్రణాళికలతో రాజధాని నిర్మిస్తున్నామనే విషయాన్ని సీఎం చంద్రబాబు వివరించారు. రాజధాని ప్రాంతంలో మొత్తంగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించే దిశగా... ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు గేట్స్ కు సీఎం చెప్పారు. అనంతరం మంత్రులు, సెక్రటరీల సమావేశానికి గేట్స్ ను తీసుకు వచ్చిన చంద్రబాబు... ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు, లక్ష్యాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మైక్రో సాఫ్ట్ హైదరాబాద్ కు రావడానికి దారి తీసిన పరిస్థితులపై కొద్దిసేపు చర్చ జరిగింది. ముఖ్యమంత్రితోపాటు.. గేట్స్ కూడా నాటి ఢిల్లీ సమావేశం... సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు, అమెరికా వెలుపల తొలి డెవలప్మెంట్ సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు కావడం గురించి సమావేశంలో ఉన్న మంత్రులు, సెక్రటరీలకు వివరించారు. తొలి మీటింగ్ లోనే చంద్రబాబు విజనరీ ఆలోచనలను తాను గమనించానని బిల్ గేట్స్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబు బిల్ గేట్స్ ను వివిధ అంశాలపై ప్రశ్నల ద్వారా బిల్ గేట్స్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన బిల్ గేట్స్ బృందం సాగులో టెక్నాలజీ అమలు చేస్తున్న విధానాన్ని పరిశీలించి... ప్రశంసించారు. ప్రకృతి సాగు గురించి రైతులు అధికారులతో చర్చించిన బిల్ గేట్స్... ఆ పంట ఉత్పత్తులను పరిశీలించారు. చీడపీడలకు సంబంధించే వివరాలు అందించే ఏపీ–ఏఐఎంఎస్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం) మొబైల్ యాప్ పనితీరును బిల్ గేట్స్ పరిశీలించారు. రైతు ఫోన్ ద్వారా ఈ యాప్ ను ఉపయోగించి పంటకు వచ్చిన తెగులును గుర్తించడమే కాకుండా... డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసే విధానాన్ని కూడా గేట్స్ పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన బిల్ గేట్స్ కు రైతులు స్థానిక వంటకాలను రుచి చూపించారు.

# అలరించిన పాకల బీచ్ ఫెస్టివల్











**పాకల, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన పాకల బీచ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా జరిగింది. బీచ్ ఫెస్టివల్ కు పర్యాటకుల నుంచి కనీవిని ఎరుగని రీతిలో విశేష స్పందన లభించింది. బీచ్ ఫెస్టివల్ ను అన్నీ తానై మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవంతం చేశారు. అంతకుముందు జిల్లా వ్యాప్తంగా బీచ్ ఫెస్టివల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేయడంలో ఎప్పటికప్పుడు అధికారులను సన్నద్ధం చేశారు. ఎంపీ శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి బీచ్ ఫెస్టివల్ విజయవంతానికి కృషి చేశారు. టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా యంత్రాంగం కలెక్టర్ రాజాబాబు, ఎస్పి విష్ణువర్ధన్ రాజు బీచ్ ఫెస్టివల్ లో విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అదేవిధంగా జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ,కూటమి నాయకులు ఏకతాటిపై నడిచి బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేశారు. ఇక బీచ్ ఫెస్టివల్ లో సుమారు రెండు రోజులపాటు రెండు లక్షల మంది పైనే పర్యాటకుల సందర్శించారు. బీచ్ ఫెస్టివల్ లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, బోటు రైడింగ్, పారాచూట్ రైడింగ్, హెలికాప్టర్ రైడింగ్, హార్స్ రైడింగ్, డ్వాక్రా బజార్లు, గుర్రపు స్వారీలు, ఒంటెల మీద రైడింగ్ పిల్లలను ఆకట్టుకునే జెయింట్ వీల్ ఇలాంటివి ఎన్నో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఇసుకేస్తే రాలనంత జనాభా బీచ్ ఫెస్టివల్ కి వచ్చి విజయవంతం చేశారు. త్వరలోనే పాకలను పర్యాటకేంద్రం గా చేస్తామని కూటమి నాయకుడు తెలిపారు.

# మే నెల దర్శన కోటా విడుదల



**తిరుమల,కలంకౌంటర్ :** 2026 మే నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

### 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

27న శ్రీవారి సేవా, పరకామణి సేవ కోటా విడుదల

ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవా, పరకామణి సేవ కోటాను 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.

https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

### తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:

**ఫిబ్రవరి 18:** సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

**ఫిబ్రవరి 21:** కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీ-పాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటాను అందుబాటులోకి తేనున్నారు.

**ఫిబ్రవరి 23:** ఈ రోజున మూడు వేర్వేరు కోటాలను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**ఫిబ్రవరి 24:** భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల బుకింగ్ కోటాను అందుబాటులో ఉంచుతారు.

**ఫిబ్రవరి 27:** ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com